క్లుప్తంగా

విందూరు హైస్కూల్‌లో చెకుముకి పోటీలు


చెకుముకి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

గూడూరురూరల్: మండలంలోని విందూరు జెడ్పీ ఉన్నత పాఠశాల, బాలికల జూనియర్ కళాశాలలో బుధవారం సమగ్ర శిక్ష సహకారంతో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు చెకుముకి, సైన్స్ టాలెంట్ పోటీలు నిర్వహించారు. పౌరశాస్త్ర అధ్యాపకుడు ప్రవీణ్‌గురు మాట్లాడుతూ సైన్స్‌లో పలు విషయాలపై ముందుగా అవగాహన కలిగి ఉండాలన్నారు. హెచ్ఎం నాగమల్లికార్జునరావు పాల్గొన్నారు.

దిశయాప్‌పై ప్రచారం


అవగాహన కల్పిస్తున్న మహిళా పోలీసులు

నాయుడుపేటటౌన్: దిశయాప్ ప్రాముఖ్యతపై సీఐలు నరసింహారావు, వైవీ సోమయ్య ఆధ్వర్యంలో పోలీసులు విస్తృత ప్రచారం చేస్తున్నారు. నాయుడుపేట, ఓజిలి, పెళ్లకూరు, దొరవారి సత్రం మండలాల్లో ఎస్ఐలు, పోలీసులు బృందాలుగా ఏర్పడి ప్రజలకు యాప్ అవగాహన కల్పిస్తున్నారు. పట్టణంలోని పలు కళాశాలలు, ఉన్నత పాఠశాలలు, మేనకూరు సెజ్‌లోని పరిశ్రమల వద్దకు వెళ్లి దిశ యాప్‌ను డౌన్‌లోడ్ చేయిస్తున్నారు.

ముమ్మారెడ్డికి మాజీ మంత్రి పరామర్శ


ప్రభాకర్‌రెడ్డి, ఇందిరమ్మను పరామర్శిస్తున్న నేదురుమల్లి రాజ్యలక్ష్మి

ఓజిలి: మండలంలోని కురుగొండకు చెందిన ముమ్మారెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ముమ్మారెడ్డి ఇందిరమ్మ దంపతులను మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి బుధవారం పరామర్శించారు. ఇటీవల ప్రభాకర్‌రెడ్డి అనారోగ్యంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న నేపథ్యంలో పరామర్శించి, ఆరోగ్యవిషయాలను తెలుసుకున్నారు. ఆమె వెంట ఎంపీటీసీ సభ్యుడు రఘురామరాజు, నేతలు సుబ్బారావుయాదవ్, రవీందర్‌రెడ్డి, దామోదర్‌రాజు, సొసైటీ డైరెక్టర్ బట్టా సుధారకర్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

ఓదార్పు ఏమైంది?


మాట్లాడుతున్న మధుసూదన్‌రెడ్డి

పెళ్లకూరు: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అరెస్టుతో రాష్ట్రంలో సుమారు వెయ్యి మందికి పైగా అభిమానుల గుండెలు ఆగాయంటూ నారా భువనేశ్వరి చేపట్టిన ఓదార్పు కార్యక్రమం బాబు జైలు నుంచి రాగానే ఏమైందని వైఎస్సార్ సీపీ నగరి నియోజకవర్గం పరిశీలకుడు సీ మధుసూదన్‌రెడ్డి ప్రశ్నించారు. బుధవారం పుల్లూరులో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టును కూడా రాజకీయ లబ్ధికి వాడుకోవాలని భువనేశ్వరి ద్వారా బాధిత కుటుంబాలను ఓదార్చే నాటకం మొదలు పెట్టారన్నారు. అయితే చంద్రబాబు జైలు నుంచి బయటకు రాగానే ఓదార్పు ఆపి వేయడం ఎంతవరకు సమంజసమన్నారు. సర్పంచ్ సీ శ్రీనివాసులురెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, కుమార్ పాల్గొన్నారు.

డయిల్ యువర్ డీఎంకు విశేష స్పందన

రాపూరు: ఆర్టీసీ డిపోలో బుధవారం నిర్వహించిన డయిల్ యువర్ డీఎంకు విశేష స్పందన లభించిందని డిపోమేనేజర్ అనిల్‌కుమార్ తెలిపారు. పలువురు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరించామని, మరికొన్ని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. ముఖ్యంగా నెల్లూరు-రైల్వేకోడూరుకు అదనపు సర్వీసు నడపాలని కోరారని చెప్పారు. పొదలకూరులో బస్‌పాస్ కౌంటర్ ఏర్పాటు చేయాలని, పెంచలకోన-నెల్లూరుకు సాయంత్రం 4.30 సర్వీసు నడపాలని కోరారన్నారు. పొదలకూరు నుంచి నెల్లూరుకు ఉదయం 5 గంటలకు బస్సు నడపాలని కోరారని, వీటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు.

వరి సాగుచేయెద్దు

రాపూరు: మండలంలో తగినంత వర్షపాతం నమోదు కానందున రైతులు వరిపంట సాగు చేయవద్దని వ్యవసాయాధికారి సోమసుందరం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో వర్షాలు సక్రమంగా కురవనందున చెరువుల్లో నీరు రాలేదని, రైతులు వరి సాగు వేస్తే ఎండిపోయే ప్రమాదముందని పేర్కొన్నారు. ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలని సూచించారు.

అవకాశాలు అందిపుచ్చుకోవాలి

గూడూరురూరల్: జాబ్ మేళాలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు సూచించారు. సొసైటీకాలనీలోని ఆయన నివాసంలో బుధవారం జాబ్ మేళాకు చెందిన వాల్ పోస్టర్లను ఎమ్మెల్యే, స్కిల్ డెవలప్‌మెంట్ అధికారులతో కలసి ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ అధికారులు ఈ నెల 20వ తేదీన పట్టణంలోని ఎస్కే ఆర్ ప్రభుత్వ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. మేళాలో 19 కంపెనీల ప్రతినిధులు పాల్గొంటున్నారన్నారు.

ప్రగతి సాధనే ప్రభుత్వ లక్ష్యం

చిల్లకూరు: రాష్ట్రంలో ప్రగతి సాధించడమే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు తెలిపారు. మండలంలోని తూర్పుకనుపూరులో బుధవారం జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ ఓ యమునమ్మ, జెడ్పీటీసీ ఎం శీనయ్య, సర్పంచ్ ఏ నాగమ్మ, పార్టీ మండల కన్వీనర్ వై మధుసూదన్ రెడ్డి, వైస్ ఎంపీపీ చెంగయ్య, ఎంపీటీసీ సభ్యుడు జానకిరామ్, జేసీఎస్ మండల కన్వీనర్ వై మనోజ్ రెడ్డి, చెంచుకిరణ్‌రెడ్డి, మల్లికార్జున్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

జగనే మా నమ్మకం

కోట: పేదల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు కోరారు. మండలంలోని చంద్రశేఖరపురంలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రధాన కూడలిలో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పీ సంపత్‌కుమార్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, మునెయ్య, ఎంపీడీఓ భవానీ పాల్గొన్నారు.

మళ్లీ జగనన్నే కావాలి

వాకాడు: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల మేలు కోరే నాయకుడని, ఆయన సేవలు రాష్ట్ర ప్రజలకు ఎంతో అవసరమని, మళ్లీ జగనే సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని కల్లూరు గ్రామ సచివాలయం వద్ద నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమానికి ఎమ్మెల్యేతోపాటు ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ నేదురుమల్లి ఉదయ్‌శేఖర్‌రెడ్డి, ఏఎంసీ చైర్‌పర్సన్ నాగభూషణమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు రామకృష్ణ, నేతలు కే దామోదర్‌రెడ్డి, అజిత్‌కుమార్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, కోటిరెడ్డి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.


చిల్లకూరు: జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు



గూడూరురూరల్: జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్


నాయుడుపేట: బోర్డు ఆవిష్కరిస్తున్న నాయకులు, అధికారులు


దొరవారిసత్రం: బ్యానర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

చరిత్రలో ఎవరూ అందించలేరు

గూడూరురూరల్: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నన్ని సంక్షేమ పథకాలను ఇకపై చరిత్రలో ఎవరు అందించలేరని ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ అన్నారు. మేగనూరులో బుధవారం నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు. అలాగే గూడూరు గాంధీనగర్‌లో బుధవారం జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఎంపీపీ గురవయ్య, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సునీల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చిట్టమూరులో..

చిట్టమూరు: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు ఎస్ శ్రీనివాసులురెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు సీ వెంకటయ్య, ఎంపీటీసీ సభ్యురాలు కొండమ్మ, జేసీఎస్ మండల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, నాయకులు వెంకటకృష్ణయ్య, జనార్దన్, మల్లికార్జున, మణి, నరేష్ పాల్గొన్నారు.

పెళ్లకూరులో..

పెళ్లకూరు: చిల్లకూరులో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ శేఖర్‌రెడ్డి, సర్పంచ్ హరిబాబురెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ప్రిస్కిల్లా, పార్టీ మండల అధ్యక్షుడు వెంకటరత్నం, జేసీఎస్ మండల కన్వీనర్ రఘునాయుడు, నాయకులు చెంగయ్య, మురళి, కృష్ణయ్య, తిరుపాలయ్య, ప్రశాంత్ పాల్గొన్నారు.

కామకూరులో..

దక్కిలి (బాలాయపల్లె): మండలంలోని కామకూరులో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ వీ కార్తీక్‌రెడ్డి, ఎంపీపీ భాస్కర్‌రెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి బాబిచౌదరి, గోపిరెడ్డి, సిద్ధయ్య, వెంకటేశ్వర్లు, కిరణ్, మధు, మహేష్ నాయుడు, శేషారెడ్డి, చెంచయ్య, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మాధవయ్యపాళెంలో..

దక్కిలి: మాధవయ్యపాళెంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ గోను రాజశేఖర్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పీ జగన్‌మోహన్‌రెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, సర్పంచ్‌లు ఎం మాధవరెడ్డి, కే శ్రీనివాసులు, ఎంపీటీసీ సభ్యుడు చెంచయ్య, ఆర్టీసీ రీజినల్ మాజీ చైర్మన్ సీహెచ్ శంకరరెడ్డి, మాజీ ఎంపీపీ వీ చెంచయ్య, నాయకులు ఎం నారాయణరెడ్డి, జయరామిరెడ్డి, శ్రీహరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పంగిలిలో..

రాపూరు: మండలంలోని పంగిలిలో జరిగిన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పెంచలరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ లక్ష్మీనారాయణరెడ్డి, నాయకులు లక్ష్మయ్య, సుబ్బయ్య, వెంకటేశ్వర్లు, ప్రతాప్, నరసింహారెడ్డి, వెంకటరమణారెడ్డి, కృష్ణారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఉమామహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సైదాపురంలో..

సైదాపురం: మండలంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ పెంచలమ్మ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఎం రవికుమార్, జే సీఎస్ మండల కన్వీనర్ జీ శ్రీనివాసులురాజు, నేతలు జీ వీరాస్వామి, ఎం వీరాస్వామి, మునిరత్నం తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్ నగర్ సచివాలయంలో

నాయుడుపేటటౌన్: మున్సిపాలిటీ పరిధిలోని ఎంఆర్ నగర్‌లో జరిగిన కార్యక్రమంలో కౌన్సిలర్ డీ లక్ష్మీనారాయణరెడ్డి, మున్సిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ షాజహాన్, సచివాలయ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

ఇనుగుంటలో...

ఓజిలి: మండలంలోని ఇనుగుంటలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీఓ రజనీకాంత్, సర్పంచ్ కే విజయమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు సంధ్యారాణి, నాయకులు వేణురెడ్డి, ఫణీందర్‌రెడ్డి, కుమార్‌నాయుడు, సురేష్, నాగభూషణరెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కటపత్రలో..

సూళ్లూరుపేట: మండలంలోని కడపత్రలో బుధవారం నాయకులు చిలకా యుగంధర్ ఆధ్వర్యంలో ఏపీకి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరించారు. అనంతరం వలంటీర్లకు కిట్లు అందజేసి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ నాయకులు పాల్గొన్నారు.

కళవలపూడి పంచాయతీలో..

వెంకటగిరిరూరల్: కళవలపూడి పంచాయితీలో జరిగిన కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ కే శ్రీనివాసులురెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఎం వెంకటేశ్వర్లు, సొసైటీ అధ్యక్షుడు నాగేశ్వరరావు, సర్పంచ్ బత్తయ్య, రమణయ్య, రాజారెడ్డి, సాయిరాం రెడ్డి, మోహన్‌రెడ్డి, సురేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వెంకటగిరి పట్టణంలో....

పట్టణంలోని 8 వార్డు సచివాలయంలో వైఎస్సార్ సీపీ నేతలు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు, జేసీఎస్ కన్వీనర్ పీ ప్రసాద్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఎస్ బాలయ్య, నెల్లూరు జిల్లా గ్రంథలయ సంస్థ చైర్‌పర్సన్ దొంతు శారద, కౌన్సిలర్లు శంకరయ్య, ఎంపి నారాయణ, చంద్రశేఖర్, వైఎస్సార్‌సీపీ నేతలు డీ బాలకృష్ణ, సీ మురళి, పి శ్రీనివాసులు, కామాక్షి పాల్గొన్నారు.

నెలబల్లిలో.. మా నమ్మకం నువ్వే జగన్

దొరవారిసత్రం: నెలబల్లిలో జరిగిన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గోపాల్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ గోపిరెడ్డి, నాయకులు సురేష్‌రెడ్డి, రాధకృష్ణారెడ్డి, సర్పంచ్ పరంధామయ్య, ఎంపీడీఓ రఘురామయ్య పాల్గొన్నారు.

గొట్టిప్రోలులో..

నాయుడుపేట: మండలంలోని గొట్టిప్రోలులో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు టీ రమణయ్య, వీ వెంకట రమణయ్య, సచివాలయ కన్వీనర్లు బీ స్వరాజ్ కుమార్, సీ సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.


కోట: పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు


చిట్టమూరు: డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న శ్రీనివాసులురెడ్డి


పెళ్లకూరు: సీఎం జగన్ చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు


దక్కిలి: వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు


రాపూరు: వలంటీర్లకు కిట్ అందిస్తున్న వైస్ ఎంపీపీ పెంచలరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ నారాయణరెడ్డి


వెంకటగిరి రూరల్: కిట్ పంపిణీ చేస్తున్న శ్రీనివాసులురెడ్డి


వెంకటగిరి రూరల్: శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు


సైదాపురం: బోర్డును ఆవిష్కరిస్తున్న రవికుమార్



ఓజిలి: మాట్లాడుతున్న సర్పంచ్ విజయమ్మ.


నాయుడుపేటటౌన్: బోర్డును ఆవిష్కరిస్తున్న అధికారులు, నాయకులు

భక్తి శ్రద్ధలతో కుంకుమార్చన

నాయుడుపేటటౌన్: శ్రీవల్లిదేవసేన సమేత షణ్ముగ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి స్కంధషష్టి మహోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి సాముహిక కుంకుమార్చన పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయం వద్ద ఉదయం గణపతి పూజ, పంచామృతాభిషేకాలు, హోమాలు, అష్టోత్తర శతనామ పూజలు వైభవంగా జరిపారు. రాత్రి నిర్వహించిన స్వామివారి నగరోత్సవంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాల్లో దేవస్థాన వ్యవస్థాపకులు చదలవాడ మోహన్‌కృష్ణ శర్మ, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి పాల్గొన్నారు.


సుబ్రహ్మణ్యేశ్వస్వామివారి ఊరేగింపు

రైతులు అప్రమత్తంగా ఉండాలి


మాట్లాడుతున్న ఎంపీపీ భాస్కర్‌రెడ్డి

దక్కిలి (బాలాయపల్లె): వర్షాలు పుష్కలంగా కురిసిన తరువాతే రైతులు రబీ సాగు చేయాలని ఎంపీపీ భాస్కర్‌రెడ్డి సూచించారు. వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో బుధవారం ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది కండలేరు జలాశయంలో నీటి కొరత నెలకొన్న కారణంగా ఆయకట్టులో పంట సాగు చేసే ఆయ కట్టు రైతులకు జలవనరులశాఖ అధికారులు గ్రామాల్లో సభలు నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు. ఎంపీడీఓ ప్రమీలా రాణి మాట్లాడుతూ సమస్యలను సున్నితంగా పరిష్కరించుకోవాలన్నా రు. మండలంలోని 31 పాఠశాలల్లో మనబడి- నాడు నేడు ద్వారా పాఠశాలల రూపురేఖలు మార్చామని ఎంఈఓ బీరం ప్రదీప్ చెప్పారు. వెంగమాంబపురంలో నీటి సమస్య అధికంగా ఉందని, వెంటనే పరిష్కరించాలని ఎంపీటీసీ సభ్యుడు చంద్రమౌళి కోరారు. దీనిపై స్పందించి ఎంపీపీ, ఎంపీ డీఓ మాట్లాడుతూ త్వరలో పరిశీలించి, నీటి సమ స్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. వైస్ ఎంపీపీ పార్వతి పాల్గొన్నారు.

మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి


చైర్‌పర్సన్ దీపికకు కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే సంజీవయ్య

నాయుడుపేటటౌన్: మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. ఆర్అండ్‌బీ అతిథిగృహం వద్ద బుధవారం సాయంత్రం మున్సిపల్ చైర్‌పర్సన్ దీపికను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. నాయుడుపేట మున్సిపాలిటీలో రూ.కోట్ల నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజీ పడకుండా నిధులు మంజూరు చేయిస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ పాలక వర్గ సభ్యులు, నాయకులతో కలసి మరింత అభివృద్ధి సాధించే దిశగా అడుగులు వేస్తున్నామని చైర్‌పర్సన్ కటకం దీపిక తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే సంజీవయ్య, చైర్‌పర్సన్ కటకం దీపికకు శాలువలు కప్పి, గజమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసనావు, ఎన్‌డీసీసీబీ చైర్మన్ కే సత్యనారాయణరెడ్డి వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ టీ సుబ్రహ్మణ్యంరెడ్డి, ఏఎంసీ చైర్మన్ టీ జనార్దన్‌రెడ్డి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం సోమశేఖర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి కిషోర్‌యాదవ్, మహిళ విభాగం రాష్ట్ర కార్యదర్శి రత్నశ్రీ , నాయకులు కే రాజారెడ్డి, బీ మల్లికార్జునరెడ్డి, కే జయ రామయ్య, చంద్రరెడ్డి, పీ హరినాథ్‌రెడ్డి, జీ సిద్ధయ్య తదితరులు పాల్గొన్నారు.

అగ్రిసెట్‌లో ఎన్‌బీకేఆర్ విద్యార్థుల ప్రతిభ


కోట: ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం నిర్వహించిన బీఎస్సీ అగ్రిసెట్‌లో విద్యానగర్‌లోని ఎన్‌బీకేఆర్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ గోపి తెలిపారు. రాష్ట్రస్థాయిలో విత్తన సాంకేతిక పరిజ్ఞాన విభాగంలో కె.శివశంకర వరప్రసాద్ 8వ ర్యాంక్, జె.మీనాక్షి 32 ర్యాంక్, ఎస్.మౌనిక 27వ ర్యాంక్ సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అభినందించినట్లు తెలిపారు.

సమస్యల పరిష్కారానికే 'జగనన్నకు చెబుదాం'


సమస్యలు తెలుసుకుంటున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్

వెంకటగిరిరూరల్: ప్రజా సమస్యలు సత్వర పరిష్కార దిశగా జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కోదండరామిరెడ్డి తెలిపారు. పట్టణంలోని ఎస్ఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం వెంకటగిరిరూరల్ మండలం, వెంకటగిరి మున్సిపాలిటీకి సంబంధించి జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కోదండరామిరెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటుందని తెలిపారు. గూడూరు ఆర్డీఓ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ సమస్యలు పరిష్కారానికి స్పందన, జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వెంకటగిరి రూరల్ నుంచి 19, వెంకటగిరి మున్సిపాలిటీ నుంచి 20 అర్జీలు వచ్చాయని అధికారులు తెలిపారు. డీఎల్‌డీఓ వాణి, తహసీల్దార్ పద్మావతి, ఎంపీడీఓ విజయలక్ష్మి, కమిషనర్ వెంకటరామయ్య పాల్గొన్నారు.

కల్యాణ మండపం నిర్మాణానికి చర్యలు


వేలం పాటల్లో పాల్గొన్న విజయశేఖర్ రెడ్డి, అధికారులు

నాయుడుపేటటౌన్: విన్నమాలలోని శ్రీకాళహస్తీశ్వర, వేణుగోపాలస్వామి వారి ఆలయాలకు చెందిన నాయుడుపేటలోని దేవాదాయశాఖ స్థలంలో కల్యాణ మండపం నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆలయాల కమిటీ కార్యదర్శి వీ విజయశేఖర్‌రెడ్డి తెలిపారు. నాయుడుపేట బైపాస్‌రోడ్డు వద్ద ఉన్న దుకాణాలు, ఇళ్లకు దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ సీహెచ్ శ్రీనివాసబాబు, ఈఓ కే జనార్దన్‌రెడ్డి సమక్షంలో వేలం పాటలు నిర్వహించారు. మొత్తం 11 దుకాణాలు, మిద్దెపై ఉన్న ఐదు ఇళ్లకు గతంలో కంటే హెచ్చుగా వేలం పాటలు పాడి మూడేళ్ల లీజుకు ఎల్లసిరి నీరజమ్మ దక్కించుకున్నారు. సుబ్రహ్మణ్యం రెడ్డి, మహేష్‌రెడ్డి పాల్గొన్నారు.

భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు

సైదాపురం: సిద్ధలయ్య కోన తిరునాళ్లలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఎం రవికుమార్ పేర్కొన్నారు. పంచాయతీ కార్యాలయంలో బుధవారం కోనలో తిరునాళ్ల ఏర్పాట్లతోపాటు వేలం పాటలు కూడా నిర్వహించారు. కొబ్బరి కాయల వేలం పాటలో ఆలయానికి రూ.1.80 లక్షలు ఆదాయం వచ్చింది. ఏ వేణుగోపాల్, రమణయ్య, ఉపసర్పంచ్ శివకుమార్ పాల్గొన్నారు

ఫ్లైఓవర్ పనులు వేగవంతం చేయండి


పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

గూడూరురూరల్: పట్టణంలో నిర్మిస్తున్న ఫ్లైఓవర్ పనులను వేగవంతం చేయాలని అధికారులు, కాంట్రాక్టర్లకు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు సూచించారు. బుధవారం ఆయన సొసైటీకాలనీతో పాటుగా ఐసీఎస్ రోడ్డులో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నిధులు మంజూరులో ప్రభుత్వం ముందుకు రావడంతో ఫ్లైఓవర్ పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు మొగ్గు చూపారని, దీంతో పనులు సాగుతున్నాయన్నారు. ఐసీఎస్ రోడ్డు నుంచి నెల్ క్యాస్ట్ వరకు ఉన్న రోడ్డు పనిని జనవరి నెలాఖారులోగా పూర్తి చేయాలన్నారు. అజీజ్‌ఖాన్, కృష్ణయ్య, చంద్రమోహన్‌రెడ్డి, అల్తాఫ్, భాస్కర్ గౌడ్ ఉన్నారు.